# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు

9th - HAPPY - ANNIVERSARY | 9 సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 | సంచిక : 296 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | గురువారం 4 జూలై 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda


# మంత్రి వర్గ విస్తరణ వాయిదా!

## కుదరని ఏకాభిప్రాయం

- ఢిల్లీ బయల్దేరిన సీఎం రేవంత్ రెడ్డి
- పీసీసీ చీఫ్? పై అధికారిక ప్రకటన!
- రాజ్యసభ ఎంపీ పదవికి కేకే రాజీనామా
- సీఎం నేతృత్వంలో ఏఐసీసీ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ లోకి

వివరాలు 2లో..





**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర కేబినెట్ విస్తరణ వాయిదా పడినట్టు తెలుస్తోంది. మొత్తం ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాల్సి ఉండగా ఏకాభిప్రాయం కుదరకపోవడంతోనే వాయిదా వేసినట్టు తెలుస్తోంది. మొత్తం 17 మంది మంత్రులకు గాను 11 మంది మంత్రులు, స్పీకర్ ప్రమాణం స్వీకరించారు. మరో ఆరు పోస్టులను పార్లమెంటు ఎన్నికల తర్వాత భర్తీ చేయాలని కాంగ్రెస్ అధినాయకత్వం భావించింది. సామాజిక సమీకరణాలు, పార్లమెంటు ఎన్నికల పెర్ఫార్మెన్స్ ఆధారంగా ఫైనల్ చేయాలనుకున్నారు. ఆరుగురిలో నలుగురి పేర్లు ప్రచారం జరిగినప్పటికీ చివరన ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ఫైనల్ చేసే నిర్ణయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ఏఐసీసీకే అప్పగించింది. కేబినెట్ అంశంపై కూలంకశంగా చర్చించేందుకు సమయం లేకపోవడంతోనే ఏఐసీసీ మంత్రివర్గ విస్తరణను వాయిదా వేసినట్టు సమాచారం.

**ఢిల్లీకి సీఎం**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించేందుకు ఆయన హస్తిన బాట పట్టారని సమాచారం. ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో ఏఐసీసీ చీఫ్ ఖర్గే సమక్షంలో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఆ వెంటనే కేకే తన రాజ్యసభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తారని తెలుస్తోంది.

## చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు గురుశిష్యులు కాదు...



### వారిద్దరు సహచరులు అన్న మల్లు భట్టివిక్రమార్క

### చంద్రబాబు ఏపీ సీఎం, రేవంత్ తెలంగాణ సీఎం అన్న ఉపముఖ్యమంత్రి


### ఆరు గ్యారెంటీలను అనుకున్న సమయం కంటే ముందే అమలు చేశామని వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:**ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు గురుశిష్యులు కాదని... వారు సహచరులేనని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఇదే విషయాన్ని రేవంత్ రెడ్డి కూడా పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబు ఏపీ సీఎంగా, రేవంత్ రెడ్డి తెలంగాణ సీఎంగా ఉన్నారన్నారు. వారిద్దరి మధ్య గురుశిష్యుల సంబంధం ఉందని చెప్పేవారివి అవగాహన లేని మాటలు అన్నారు.

**ఆరు గ్యారెంటీలు అమలు చేశాం**

అనుకున్న సమయం కంటే ముందే తాము ఆరు గ్యారెంటీలను అమలు చేశామని భట్టివిక్రమార్క అన్నారు. త్వరలో రైతు రుణమాఫీ చేసి హామీని నిలబెట్టుకుంటామన్నారు. ఒక లక్ష వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన బీఆర్ఎస్ ఐదేళ్లు అయినా హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. కానీ ఇప్పుడు మాత్రం

వివరాలు 2లో..



## కాంగ్రెస్ పార్టీలో చేరిన కె.కేశవరావు

### ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ కండువా కప్పుకున్న కేకే

### సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కేకే

### కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఖర్గే

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. రాజ్యసభ సభ్యుడు, తెలంగాణకు చెందిన కీలక నేత కె.కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ లో జాయిన్ అయ్యారు. ఖర్గే... ఆయనకు కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



## రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చాలా మాట్లాడారు

### ఎంపీ రఘునందన్ రావు

- రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని విమర్శ
- ఇప్పుడేమో కమిటీ వేసి ఎవరికివ్వాలో... ఎవరికివ్వకూడదో పరిశీలిస్తామంటున్నారని ఆగ్రహం
- అధికారం కోసం మోసపూరిత హామీలు ఇచ్చారని ఆరోపణ

వివరాలు 2లో..

## అసెంబ్లీ గేటు తాకనీయమన్నారు.. గేట్లు బద్దలు కొట్టుకొని వెళ్లాం

### పిఠాపురం సభలో పవన్ కల్యాణ్



### పిఠాపురంలో 3 ఎకరాలు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వెల్లడి

### కన్నీళ్లు తుడవలేని అధికారం ఎందుకని వ్యాఖ్య

### నేను గెలిపించి ఉండవచ్చు... చంద్రబాబు అనుభవం సుపరిపాలన అందిస్తోందన్న జనసేనాని

### రుషికొండ ప్యాలెస్ నిర్మాణం కోసం రూ.600 కోట్లు అవసరమా? అని నిలదీత

**హైదరాబాద్ పెన్ పవర్:**తనను అసెంబ్లీ గేటును కూడా తాకనీయమని కొందరు మాట్లాడారని... కానీ అసెంబ్లీ గేటును తాకడం కాదు... గేట్లు బద్దలు

వివరాలు 2లో..

## ప్రజల సమస్యలను జెడ్పీ సమావేశం దృష్టికి తీసుకురావడం కౌశిక్ రెడ్డి చేసిన తప్పా?

### హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదును ఖండించిన హరీశ్ రావు

### ప్రజాపాలన అంటే ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు బనాయించడమా? అని ఆగ్రహం

### కాంగ్రెస్ ప్రభుత్వానికి పరిపాలన చేతకావడం లేదని విమర్శ

**హైదరాబాద్ పెన్ పవర్:**హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయడాన్ని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. ప్రజల సమస్యలను జెడ్పీ సమావేశం దృష్టికి తీసుకురావడం కౌశిక్ రెడ్డి చేసిన తప్పా? అని నిలదీశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రజాపాలన అంటే ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు

వివరాలు 2లో..



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై కొత్త నేర చట్టాల ప్రకారం కేసు

### భారతీయ న్యాయ సంహిత చట్టం కింద కేసు నమోదైన తొలి ఎమ్మెల్యే

### జిల్లా పరిషత్ సమావేశాల్లో రెచ్చిపోయిన కౌశిక్ రెడ్డి

### అసభ్య పదజాలంతో విరుచుకుపడ్డ ఎమ్మెల్యే

### కరీంనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన అధికారులు

వివరాలు 2లో..



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశవ్యాప్తంగా అమలు లోకి వచ్చిన కొత్త నేర చట్టాల కింద బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. కరీంనగర్ పోలీసులు ఎమ్మెల్యేపై ఈ కేసు నమోదు చేశారు. దేశంలో కొత్త నేర చట్టాల కింద ఎమ్మెల్యేపై కేసు నమోదు కావడం ఇదే ప్రథమం. కాగా, జిల్లా పరిషత్ మీటింగ్ లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి రెచ్చిపోయారు. అధికారులు, తోటి ప్రజాప్రతినిధులను అసభ్య పదజాలంతో దూషించారు.

## టార్గెట్ పెట్టుకుని మొక్కలు పెంచుతున్నం

### ప్రజలను భాగస్వామ్యంతో చెట్లను నాటాలె

### అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ

వివరాలు 2లో..

**హైదరాబాద్ పెన్ పవర్:** టార్గెట్ పెట్టుకుని రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు పెంచేలా లక్ష్యం పెట్టుకున్నామని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఇవాళ సత్తుపల్లిలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి సురేఖ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ 1950 లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు





## పదేళ్ల ఎన్డీఏ పాలన పూర్తి..

## మరో 20 ఏళ్ల పాలన మిగిలే ఉందన్న మోదీ

### రాజ్యసభలో ప్రతిపక్షాల ఆరోపణలకు ప్రధాని కౌంటర్

### అంబేద్కర్ రాజ్యాంగం వల్లే ఇప్పుడు ఈ సభలో ఉన్నానని వ్యాఖ్య

### రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో భాగంగా రాజ్యసభలో స్పీచ్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎన్డీఏ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభలో తిప్పికొట్టారు. తమది 1/3 ప్రభుత్వమంటూ ప్రతిపక్షాలు అంటున్నాయని.. వారి మాట నిజమేనంటూ ఇప్పటికి కేవలం పదేళ్ల పాలన మాత్రమే పూర్తయిందని, మరో ఇరవై ఏళ్లు మిగిలే ఉన్నాయని రిటార్ట్ ఇచ్చారు. పరోక్షంగా మమ్మల్ని మరో ఇరవై ఏళ్లు అధికారంలో ఉండాలని కోరుకుంటున్నందుకు ప్రతిపక్షాలకు ధన్యవాదాలు చెబుతున్నానని అన్నారు. ప్రతిపక్ష నేతల మాటలు

వివరాలు 2లో..



